## కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్



కలెక్టర్ ప్రావీణ్యాను కలిసిన సబ్ కలెక్టర్ ఉమాహారతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 29 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ డివిజన్కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు.కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మక్తా అల్లూర్‌ను సందర్శించిన ఎన్‌ఎల్‌ఎం బృందం

**కంది, జూలై 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు మంగళవారం నేషనల్ లెవల్ మానిటరింగ్(ఎన్ఎల్ఎం) బృందం సభ్యులు టీవీ సురంజన్‌రెడ్డి, ఎం సాదిక్ అలీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్థులతో, లబ్దిదారులతో (5 మంది చొప్పున ఉపాధి హామీ కార్మికులు, పింఛన్‌దారులతో) కలిసి పలు అంశాలపై చర్చించి అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సభ్యులతో సమావేశమై వారు చేపడుతున్న కార్యకలాపాలు, రుణాల వినియోగం తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన వర్క్‌ఫైల్స్, 21 రకాల డాక్యూమెంటేషన్‌లు, గ్రామ పంచాయతీలో నిర్వహించిన 7 రిజిస్టర్స్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి, పంచాయతీ ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ దీపక్‌కుమార్, ఏఈ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిఓ మహేందర్, ఎపిఓ గురుపాదం, ఇసి అనురాధ, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.



పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

### ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత
## వైద్య సిబ్బందిదే : కలెక్టర్ రాహుల్‌రాజ్

**సదాశివపేట, జూలై 29(ప్రభాతవార్త):** ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బందిదేనని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం కొల్చారంలో తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా కొల్చారంలో పిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్‌తోపాటు, విధుల్లోఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తహీనత తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీక్షలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వబడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సేకరించాలని, పిహెచ్‌సిలల ద్వారా పరీక్షలు జరిపి వాటి ఫలితాలను ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా విధానాన్ని సంబంధిత అధికారుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడానికి పలు సూచనలుచేశారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు వున్నారు.

### లైసెన్స్ సర్వేయర్ల ప్రాక్టికల్
## పరీక్షను పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రాక్టికల్ పరీక్షలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి మున్సిపాలిటీ 29, ప్రభాతవార్త :** జిల్లాలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకానికి మంగళవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల కేంద్రంను జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ మాధురి పరిశీలించారు. సంగారెడ్డి తార ప్రభుత్వ డిగ్రీకళాశాలలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం మంగళవారం థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను అదనపు కలెక్టర్ మాధురి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మొత్తం 160 మంది అభ్యర్థులకు గాను 127 మంది అభ్యర్థులు పరీక్షల హాజరయ్యారు. 33 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోజిల్లా సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు ఐనేష్, జిల్లాలోని నాలుగు డివిజన్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**హుస్నాబాద్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బస్ డిపోలో బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మేనేజరు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఆర్టీసి విషయంలో ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా 7382852772 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుల కోసం సూచనలు, సలహాలు ఇవ్వవచ్చని వివరించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

**శివ్వంపేట, జూలై 29(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని గోమారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ అవకతవకలకు పాల్పడడంతో సస్పెండ్ అయ్యారని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. గ్రామంలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి పనులలో అవకతవకలకు పాల్పడడంతో సంబంధిత అధికారులు చర్యలు చేపట్టగా 2024లో సంవత్సరంలో ఆర్టికల్చర్ పనులలో అవినీతికి పాల్పడ్డట్లు గతంలో జరిగిన సోషల్ ఆడిట్‌లో గ్రామస్తులు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టగా అవినీతి జరిగినట్లు గుర్తించారు. మంగళవారం అధికారులు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్ పిడి శ్రీనివాస్, ఫీల్డ్‌అసిస్టెంట్ లక్ష్మణ్‌లను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఐఐఎం అధ్యక్షుడిగా ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 29 ప్రభాతవార్త :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్(ఐఐఎం) అధ్యక్షుడిగా ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్‌మూర్తి నియమితులయ్యారు.ఐఐఎం 79వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం కలకత్తాలో జరిగింది.సమావేశంలో బిఎస్ మూర్తిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ నియామకం ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ అనేది విద్యా, పరిశ్రమ మరియు పరిశోధనలలో మెటలర్జికల్ మరియు మెటీరియల్ ఇంజనీరింగ్ నిపుణులకు ప్రాతినిధ్యం వహించే ఒక ప్రముఖ ప్రొఫెషనల్ సంస్థ.



ఐఐఎం అధ్యక్షునిగా నియమితులైన ప్రొఫెసర్ బి ఎన్ మూర్తి

# పేదల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో మేలు.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.. కార్మిక, భూగర్భ గనుల, జిల్లా ఇన్‌చార్జి మంత్రి : గడ్డం వివేక్‌వెంకటస్వామి**



సిద్దిపేటలో రేషన్‌కార్డు మంజూరు పత్రాలను అందిస్తున్న మంత్రి వివేక్,కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/చిన్నకోడూరు/ నంగునూర్, జూలై 29, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ సర్కారు పేదల కోసం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని సిద్దిపేట పట్టణం,నంగునూర్, చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో వేర్వేరుగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్దిదారులకు రేషన్‌కార్డులు మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల అధికారంలోఉన్నా ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్‌కార్డులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడం జరుగుతుందని చెప్పారు. రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో అవసరమన్నారు. రేషన్ కార్డులపై పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. 15 లక్షల మందికి రేషన్‌కార్డు దారులకు లాభం జరుగుతుందన్నారు. రూ.9 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని చెప్పారు. స్వర్గీయ కేంద్ర మాజీమంత్రి కాకా వెంకట స్వామి హయాంలోనే రేషన్ దుకాణాల వ్యవస్థ దేశ వ్యాప్తంగా ప్రారంభమైందని గుర్తు చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా కాంగ్రెస్ సర్కార్ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూంల పేరిట పేదలను మోసం చేస్తే కాంగ్రెస్ సర్కారు గూడు లేని ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. రూ.800 కోట్లు మహిళ సంక్షేమానికి ఖర్చుచేయడం జరుగుతుందని తెలిపారు. పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడంజరిగిందని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేసి తీరుతామని వివరించారు. డిసెంబర్ వరకు 1 లక్ష ఉద్యోగాలు భర్తీ చేశామని మిగతా 1 లక్ష ఉద్యోగాలు రానున్న రోజుల్లో భర్తీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కెసిఆర్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు పనికి రాకుండా పోయాయని.. ప్రజా ధనాన్ని వృథా చేశారని తిరిగి ఎల్లంపల్లి నుంచే నీరు రావాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, ఆర్డీఓ సదానందం, నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు దేవులపల్లి యాదగిరి, సాకి అనంద్, మీసం నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో యూరియా కొరత లేదు

**డీలర్లు రైతులు, అధికారులకు సహకరించాలి**
**మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

**గజ్వేల్, జూలై 29 (ప్రభాతవార్త):** గజ్వేల్ పరిధిలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొందరు పనిగట్టుకొని చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ, రైతు భరోసా, పండించిన పంటలు, ధాన్యం కొనుగోలు తదితర వాటిని చేపడుతూ రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఖరీఫ్ సాగును దృష్టిలో పెట్టుకొని సాగుకు సరిపడా ఎరువులను సిద్ధం చేయగా, ప్రతిరోజు 50 టన్నుల యూరియాను రైతులకుఅందజేస్తున్నట్లు తెలిపారు. కొందరు డీలర్లు సహకరించడం లేదని తమ దృష్టికి వస్తుందని చెప్పారు. అన్నదాత కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించి ఎరువుల పంపిణీకి అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, కాలం చెల్లిన మందులు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనల ప్రకారం స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయకపోయినా, రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా ఊరుకోమని అన్నారు. రైతులు సైతం తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తేవాలని కోరారు. అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంలో తమ వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు. కొందరు పనిగట్టుకొని యూరియా పంపిణీపై రాజకీయం చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రైతులపై మీకు నిజమైన గౌరవం ఉంటే తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి కృషి చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్దకు తామే వెళ్తామని అన్నారు. ఆపనికిరాని నాయకుడు యూరియా ఎరువుల పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వం అని మాట్లాడుతున్నారని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న యూరియా పంపిణీ ప్రక్రియ బాగుందని, దీనిని జీర్ణించుకోలేని కొందరు వ్యాపారులు పన్నుతున్న కుట్రలను బహిర్గతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, ఏడిఏ బాబునాయక్, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్‌గౌడ్, ఏఎంసి సెక్రటరీ జాన్ వెస్లీ, ఏఓ నాగరాజు, డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఉప్పల శ్రీనివాస్, హరినాథ్, మహంకాళి శ్రీనివాస్, వహీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 31న గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

**ములుగు, జూలై 29 ప్రభాతవార్త :** ములుగు సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపిసి, బిపిసి గ్రూపులలో మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు ఈనెల 31వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ.పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. పాత మెదక్ జిల్లాకు సంబంధించిన 2025 మార్చి పదవ తరగతి మొదటి అటెంప్ట్‌లో పాసైన విద్యార్థినిల నుండి ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కళాశాలలో దరఖాస్తులు స్వీకరించి 2 గంటల తర్వాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందన్నారు. అడ్మిషన్లు కోరు విద్యార్థినిలు ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్‌సి ఆన్‌లైన్ మెమో, బోనాఫైడ్‌తో పాటు ఆధార్ సర్టిఫికెట్లు జిరాక్స్ తీసుకొని రావాలని కోరారు.

# ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం అవసరం

**రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి**




మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

**మెదక్ టౌన్, జూలై 29 ప్రభాతవార్త :** మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలుచేసే విధివిధానాలపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఇతర కమిషనర్లు, పీవీ శ్రీనివాస్, బోరెడ్డి, అయోధ్యరెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పూలబొకేతో స్వాగతం పలికారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతోకలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు. మెదక్‌జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై చదివి పౌర సమాచార అధికారులు అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో ఆర్టిఐ యాక్ట్ అమలులో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ చాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్‌దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది. అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు. రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపికచేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు. 22జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చిలోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారితనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన సన్మానం

**చిన్నకోడూరు, జూలై 29, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక, భూగర్భ గనులశాఖ మంత్రిగా, జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన త్వరాత మొదటిసారిగా చిన్నకోడూరుకు విచ్చేసిన వివేక్ వెంకటస్వామికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. చిన్నకోడూరులోని పెద్దమ్మ దేవాలయం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరైన లబ్ధిదారులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, తహశీల్దార్ సలీంలతోకలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి వివేక్‌వెంకటస్వామిని పార్టీ శ్రేణులు గజమాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, మీసం మహేందర్ యాదవ్, బంక చిరంజీవి, బత్తిని గణేష్‌గౌడ్, అజ్జు యాదవ్, మల్లేశం, ఎర్ర మహేందర్, మహేందర్‌రెడ్డి, జక్కుల నాగరాజు, కొలిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి
# రేషన్ కార్డులు అందజేస్తాం
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



ఆహారభద్రతకార్డులను అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే.

**చిలిపిచెడ్, జూలై 29 (ప్రభాతవార్త) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ మండలం శీలాంపల్లి రైతు వేదికలో నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తాహసీల్దార్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైనవారందరికి రేషన్‌కార్డులు ఇచ్చేవరకు ఇది కొనసాగుతుందన్నారు. సన్న బియ్యం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీ శ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని చెప్పారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్‌కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారిపేర్లు తీసివేయించాలని కోరారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేషన్‌కార్డులవల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషిచేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ధిదారులకు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో కలిముద్దీన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, ఆయాగ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**చిన్నకోడూరు, జూలై 29, ప్రభాతవార్త :** ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచాపూర్ మాజీ సర్పంచ్ ఏలేటీ అరుణ రాజారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి అయిల్‌పామ్ గెలలను కోసి మొదటి పంటను ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి పొందాలంటే అయిల్‌పామ్ సాగుకు ముందుకురావాలన్నారు. అయిల్‌పామ్ సాగు చేసే ప్రతి రైతుకు 30 ఏళ్లపాటు ఆదాయం నిరంతరం వస్తుంద న్నారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఫోన్ లో మాట్లాడుతూ ప్రతి రైతు ఏలేటి రాజారెడ్డిని ఆదర్శంగా తీసుకోవా లన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు నీటిమట్టం పెరిగి వ్యవసాయానికి అనుకూలంగా మారిందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్,సోమిరెడ్డి, నాయకులు మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, మోసర్ల మధుసూదన్‌రెడ్డి, గాజుల బాబు, సుంచు ఎల్లయ్య, రాజారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి భాస్కర్‌రెడినడ, వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్, ఏఈఓ జమీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50వేల జరిమాన

**హుస్నాబాద్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన బింగి శారద గతంలో బెల్లం విక్రయిస్తూ పట్టుబడగా అక్కన్నపేట తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా తహసీల్దార్ వారిని బైండోవర్ చేయగా మళ్లీ ఇలాంటి తప్పు చేయను అని హామీ ఇచ్చి వెళ్లి తిరిగి గుడుంబా తయారు చేసే వ్యక్తులకు బెల్లం పటికలు సరఫరా చేస్తూ పట్టుపడడంతో బైండోవర్ ఉల్లంగించిన ఇద్దరిని తిరిగి మంగళవారం తహసీల్ధార్ అనంతరెడ్డి ఎదుట హాజరు పరచగా వారికి రూ. 50 వేల జరిమానా విధించినట్లు హుస్నా బాద్ ఎక్సైజ్ సిఐ పవణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలో ఎవరూ గుడుండా విక్రయించినా తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే తెలిసిన వారు వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలపాలన్నారు.తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. బైండోవర్ ఉల్లంగించిన వ్యక్తిని పట్టుకున్న వారిలో ఎక్సైజ్ ఎస్ఐలు రూప, దామోదర్, సిబ్బంది ఉన్నారు.



జరిమానా రశీదు అందిస్తున్న ఎక్సైజ్ అధికారులు

## అడవిలో సీడ్‌బాల్స్‌ను విస్తరించిన విద్యార్థులు



సీడ్‌బాల్స్‌ను విస్తరించిన విద్యార్థులు, ఫారెస్ట్ అధికారులు

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
వనమహోత్సవం 2025 సంవత్సరంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తపస్య డిగ్రీకళాశాలకు చెందిన విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు తాము స్వయంగా తయారుచేసిన సీడ్‌బాల్స్‌ను నర్సాపూర్ అటవీప్రాంతంలో విస్తరించారు. సీడ్‌బాల్స్‌ను చింతపండు, వేపగింజలతో తయారుచేస్తారని తెలిపారు. ఈబాల్స్‌ను అడవిలో ఉంచడం వల్ల ప్రకృతిపరిరక్షణ కలుగుతందన్నారు. ఈమేరకు విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంచడం కోసం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి పరిరక్షణ పట్ల విద్యార్థులకు బాధ్యత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారుతెలిపారు. నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.

## ప్రజలు ధర్మమార్గంలో పయనించాలి

**-కాశీ జగద్గురు డాక్టర్ చంద్రశేఖర్‌స్వామిజీ**


పూజలు నిర్వహిస్తున్న జగద్గురు చంద్రశేఖర శివాచార్య స్వామిజీ

**చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:**
ప్రజలందరూ ధర్మమార్గంలో పయనిస్తే మోక్షం లభించడం తథ్యమని కాశీపీఠం జగద్గురు డాక్టర్ చంద్రశేఖర్ శివాచార్య స్వామిజీ సూచించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని వీరశైవమతపరంపర పర్యటనలోభాగంగా మంగళవారం మండలకేంద్రమైన చౌటకూరులోని మఠం శంకరయ్య స్వామి ఇంటికి చేరుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలో కొలువుండి భక్తులతో నిత్య పూజలందుకుంటున్న శ్రీకాశీఅన్నపూర్ణ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్ర శ్రావణ మాసంలో తమ ఇంటిదేవుడిని, గురువులను భక్తిశ్రద్ధలతో పూజించుకోవాలన్నారు. లింగదారణ సంస్కారం, మంత్రోపదేశం పొంది ధర్మ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈసందర్భంగా భక్తులు జగద్గురును దర్శించుకుని పాదపూజచేశారు. కార్యక్రమంలో ఓంకార సిద్ధశివాచార్య స్వామిజీ, గురుసిద్ధ మణికంఠ శివాచార్య స్వామిజీ, చీల మల్లన్న, మఠం మల్లేశం, వీరభద్రస్వామి, మఠం జగదీశ్వర్, అమరేందర్ పాల్గొన్నారు.

## నేడు కెజిబివి కళాశాల భవనం ప్రారంభోత్సవం

**-ఆరేళ్లకు పూర్తయిన భవనం-ఆనందంలో విద్యార్థులు**



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కెజిబివి కళాశాల

**అల్లాదుర్గం, జూలై 29, ప్రభాతవార్త:**
ఈనెల 30వ తారీఖున మండల కేంద్రమైన అల్లాదుర్గంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. 2018లో కళాశాలగా అప్‌గ్రేడ్‌గా మార్చారు. కళాశాల పక్కభవనం కోసం ప్రభుత్వం 2.5కోట్ల రూపాయలను మంజూరు చేయగా పనులుదక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణపనులను శరవేగంగా ప్రారంభించినా తదుపరి నిర్మాణపనులు నిదానంగా సాగాయి. భవన నిర్మాణం పనులు 6సంవత్సరాలు పాటు కొనసాగాయంటే కాంట్రాక్టర్, అధికారుల పనితీరుపై ప్రత్యేకంగా ప్రస్తావించాల్సి పనిలేదు. పాఠశాలను అప్‌గ్రేడ్ చేసిన కళాశాలకు స్వంత భవనం లేకపోవడంతో పాఠశాలలోనే కళాశాల విద్యార్థులుసైతం విద్యను అందుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ఇరుకిరుకు గదుల్లో కళాశాల విద్యార్థులు విద్యను అందుకున్నారు. ఏదేమైనా ఈ నెల 30వ తారీఖున కళాశాల భవనం ప్రారంభోత్సవానికి నోచుకోవడంతో కళాశాలవిద్యార్థులు ఇకనుంచి కొత్తభవనంలో విద్యను అందుకోనుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికలపై జరిగిన సమావేశంలో ఆంజనేయులుగౌడ్


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకత్వంతో పార్టీ సంస్థాగత నిర్మాణం, ఎన్నికలపై నిర్వహించిన సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొనగా, ఈసమావేశంలో ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, టిపిసిసి మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలంఖాన్, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్ల వరప్రసాద్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ లు పాల్గొన్నారు. ఈమేరకు ఈసమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానికసంస్థల ఎన్నికలు, నామినేటెడ్‌పదవులపై చర్చించడం జరిగింది.

## పాదయాత్రగా తిరుమలకు అమీన్‌పూర్‌వాసులు

**అమీన్‌పూర్, జూలై 29, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు మహంకాళి దేవాలయం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు సీసాల రాజు ఆధ్వర్యంలో 21 మహాపాదయాత్ర ప్రారంభమైంది. ఈ మహాపాదయాత్రలో అమీన్‌పూర్‌ప్రాంతానికి చెందిన తుమ్మల ప్రతాపరెడ్డి, కొల్లూరి సత్యనారాయణ, కిష్టారెడ్డిపేట నివాసి మాణిక్యం, సీసాల రాజు బృందంతో కలిసి మహా పాదయాత్రగా తిరుమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీవైస్‌చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మహాపాదయాత్రలో పాల్గొని తిరుమలకువెళ్లే బృందాన్ని సన్మానించారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మహాపాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని మాజీ వైస్‌చైర్మన్ నరసింహగౌడ్ తెలిపారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
**-నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**


లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జూలై 29, ప్రభాతవార్త:**
అర్హతలున్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్‌పరిధిలోని ఎంపిడివో సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్దిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాదిరూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్‌బియ్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ విక్రయించవద్దని విజ్ఞప్తిచేశారు. అలావిక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్‌కార్డులు రద్దుచేస్తామని హెచ్చరించారు. చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులను ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గవ్యాప్తంగా 2096మంది లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులు అందించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్, మాజీ జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దేవానందం, మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ విజయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసీల్దారులు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను పిఓఎస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మాలి

**-ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ...**


తనిఖీచేస్తున్న వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 29, ప్రభాతవార్త:**
డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని రామాయంపేట ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. మంగళవారం నాడు రామయంపేట మండలపరిధిలో పలు ఎరువులదుకాణాలను తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా రైతు ఆధార్‌కార్డు వివరాలను లేదా వారి వేలిముద్రలు తీసుకొని మాత్రమే విక్రయించాలని సూచించారు. డీలర్లు ఎప్పటికప్పుడు స్టాకు వివరాలను సరి చేసుకోవాలని, ఎరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని తెలిపారు. ఎవరైనా ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్టయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వివరాలను అందజేస్తూ తమ భూ విస్తీర్ణం తెలియజేయాలని, దానికి అనుకూలంగా ఎరువులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులు వాడాలని, మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల చీడ పీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించాల్సిందిగా రైతులను కోరారు.

## ఆవుల రాజిరెడ్డి అధ్వర్యంలో నమస్తే నర్సాపూర్ కార్యక్రమం

**-ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి**


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఆవుల రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ పట్టణంలో నమస్తే నర్సాపూర్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోగల 15,7,8,3వార్డులలో పర్యటించి ప్రజలతో ప్రత్యక్షంగామాట్లాడి వారు ఎదుర్కొంటున్నసమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేగాక ఆయా వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, నాయకులు హబీబ్‌ఖాన్, కుమ్మరి నాగేష్, రషీద్, రియాజ్‌ఖాన్, హరీష్‌వర్ధన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన రామాగౌడ్

**చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:**
గతనెలలో తాడ్దానిపల్లి వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బుర్ర సతీష్ మెరుగైనచికిత్స కోసం రూ.20వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామాగౌడ్ అందచేశారు. బ్రిగూడెంగ్రామానికి చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో నాయకులు వర్కుల రమేష్, ఎఎంసి డైరెక్టర్ డప్పు శంకర్, చింత ఆంజనేయులుముదిరాజ్, నాగరాజు, రాంగా గౌడ్, రవీందర్, నవీన్‌గౌడ్, కొల్యూరి రవి, కంజర్ల యాదగిరి, గోరే, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు దర్శించుకున్న గోదావరి అంజిరెడ్డి దంపతులు


విజయవాడ కనకదుర్గ మాతను దర్శించుకుంటున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీలు

**రామచంద్రాపురం, జూలై 29, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో కొలువుండి నిత్యం భక్తులచే పూజలందుకుంటున్న కనకదుర్గ మాత ఆలయాన్ని మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి దంతపులు దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్సీ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మోపిదేవి సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయాన్నిసైతం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**-ఫీల్డ్ అసిస్టెంట్లతో అడిషనల్ డిఆర్‌డిఏ బాలరాజు**

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:**
ఉపాధి హామి పథకంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డిఆర్‌డిఎ అడిసనల్ పిడి బాలరాజు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీలో (1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025) వరకు చేసిన పనులపై చేపట్టిన సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి అధికారులు తనిఖీ చేసిన రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పిఆర్‌లో సిసిరోడ్లకు మొత్తం రూ.2లక్షల32వేల780దుర్వినియోగం అయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏపిఓ సాహెదు, మహ్మద్ ఎక్బాల్ ఆహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్లు చిరంజీవి, సురేష్,శిరోమణి, ఒసగమేశ్వర్, నరసింహారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు రమేష్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమపాఠశాలగా తెల్లాపూర్ జడ్పిహెచ్‌ఎస్: జిఎంఆర్

**రామచంద్రాపురం, జూలై 29, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ పథకం ద్వార ఉత్తమ పాఠశాలగా ఎంపికయింది. ఉత్తమ పాఠశాలగా ఎంపికైన పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్లాపూర్ జడ్పీహెచ్‌ఎస్ ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే పిఆర్‌టియు ఆధ్వర్యంలో మహాధర్నా

**-పిఆర్‌టియు టిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యనాయక్**

**నర్సాపూర్ జూలై 29, ప్రభాతవార్త:**
ఆగస్టు 15లోపు ఉపాధ్యాయులసమస్యలు పరిష్కరించని ఎడల పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపడతామని పిఆర్‌టియుటిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యానాయక్ హెచ్చరించారు. మంగళవారం నర్సాపూర్ మండలంలో పిఆర్‌టియుటిఎస్ మండలశాఖ ప్రధానకార్యదర్శి భీమ్లానాయక్ ఆధ్వర్యంలో 2025 పిఆర్‌టియు సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి పిఆర్‌టియుటిఎస్ మెదక్‌జిల్లా ప్రధానకార్యదర్శి సౌమ్యనాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా సౌమ్యానాయక్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయులసమస్యలు ఆగస్టు 15లోపు పరిష్కరించకుంటే మహాధర్నా చేపడతామన్నారు. సిపిఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేలమందితో ఇందిరాపార్క్ వద్ద ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎస్ సరెండర్ బిల్లులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా పెండింగ్‌లో ఉంచడం శోచనీయమన్నారు. పెండింగ్‌బిల్లులన్నీ ఆగస్టు 15లోపు చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వీరేశం, అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్, రాష్ట్ర కార్యదర్శులు వెంకటేశ్వరరావు సుందరయ్య, సురేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తబస్సుమ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి

**-ప్రకటించిన కోటి రూపాయలను మృతుల కుటుంబాలకు వెంటనే అందజేయాలి**
**-సిపిఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు**

**పటాన్చెరు, జూలై 29, ప్రభాతవార్త:**
సిగాచి పరిశ్రమలో ఘోర దుర్ఘటన జరిగి 54 మంది కార్మికులు మృతి చెందడానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన 54మంది కార్మికుల కుటుంబాలకు వెంటనే కోటి రూపాయల నష్టపరిహారం అందజేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ దాదాపు నెలరోజులు కావస్తున్నా ఒక్క కుటుంబానికి కూడా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందకపోవటం దారుణం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రమాదంజరిగి 54మంది కార్మికులు మృతి చెందినప్పటికీ, పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరైనదిగా లేదన్నారు. ప్రమాదం జరిగిన రెండవరోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశ్రమను సందర్శించడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 15రోజుల్లో కోటిరూపాయలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కానీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని, పరిశ్రమను పూర్తిగా ఎక్కడికక్కడ గేటులేకుండా చేసి, పూర్తిగా ప్యాక్ చేయడం జరిగిందని, అనేకమంది చనిపోయిన కార్మికుల కుటుంబాలు నష్టపరిహారం కోసం ఎవరికి చెప్పుకోవాలో, ఎక్కడికి వెళ్లాలో తెలియక అనేకమంది కార్మికుల కుటుంబాలు పరిశ్రమదగ్గర తిరుగుతున్నారని తెలిపారు. ఐలా పాశమైలారం కార్యాలయం వద్ద సమాచారం కోసం ఏ ఒక్క అధికారీ కనిపించడం లేదని, ఎంతమంది చనిపోయారో, ఎంతమంది కార్మికులను గుర్తించారో. ఎంతమంది గాయపడ్డ కార్మికులకు నష్టపరిహారం చెల్లించారో నేటికి పూర్తి సమాచారం ఉందని జిల్లా అధికార యంత్రాంగం ఎక్కడ కూడా సరైన సమాచారం ఇవ్వడం లేదన్నారు. 8మంది కార్మికుల జాడ లేదని, మిస్సింగ్ అని యాజమాన్యం ప్రకటించడం సరైనపద్ధతా అని ప్రశ్నించారు. చనిపోయిన 54మంది కార్మికుల కుటుంబాలకు యాజమాన్యం పూర్తిబాధ్యత వహిస్తూ కార్మికుల కుటుంబాలకు మరణధ్రువీకరణ పత్రాలు ఇవ్వటంతోపాటు గాయపడిన కార్మికులకు, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గిరిజన హాస్టల్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే


గిరిజనహాస్టల్ నిర్మాణానికిశంఖుస్థాపనచేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌మండలపరిధిలోని నాగులపల్లిగ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన గిరిజన హాస్టల్ భవన నిర్వాణానికి కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన పిఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కేంద్రనిధుల నుంచి మూడుకోట్ల 50లక్షలతో ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ భవన నిర్మాణానికి నిధులు మాంజూరయ్యాయి. ఈమేరకు సోమవారం ఈహాస్టల్‌భవన నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హాస్టల్ భవన నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఈహాస్టల్ భవన నిర్మాణం ఈప్రాంత గిరిజనవిద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేనాధిపతి, మాజీ సర్పంచ్ జీవన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు బోగా శేఖర్, రఘుపతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ముకుందారెడ్డి, కుమార్, కిష్టయ్య, మేఘమాల, నర్సింలు, గోవర్ధన్, రవికుమార్, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిక్కునాయక్, సందీప్, నహీముద్దీన్, షేక్ హుస్సేన్, వినయ్, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 31న స్పాట్ అడ్మిషన్లు

**చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సింగూరులో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో సిఇసి, ఎమ్ఈసి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 31వ తారీఖున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ గౌతమ్ ఆగమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సిఇసిలో 14, ఎంఇసిలో 38సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మార్చి 2025 సంవత్సరంలో 10వ తరగతి పాసైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై స్పాట్ అడ్మిషన్‌లు పొందాలన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిలింగ్ (స్పాట్ అడ్మిషన్‌లు) నిర్వహించి అదేరోజు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

**సిర్గాపూర్‌లో...**

**సిర్గాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 31వ తారీఖున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. ఎంపిసిలో 30, బైపిసిలో 19సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై స్పాట్ అడ్మిషన్‌లు పొందాలన్నారు. ఉదయం 10గంటల లోపు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుపతయ్య సూచించారు.

## బదిలీ అయిన హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం


హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్‌ను సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

**గుమ్మడిదల, జూలై 29, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్ ఇటీవల హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఆయనతో కలసి పనిచేసిన పోలీస్‌శాఖ సిబ్బంది నూతనంగా పదవీబాధ్యతలు తీసుకున్న ఎస్ఐ లక్షి ్మకాంత్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా వీడ్కోలుకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఓర్పుతో రాసే ప్రతిభ తనదని ప్రజలకు పోలీసుల పట్ల గౌరవం పెంపొందించేందుకు అహర్నిశలు కృషిచేసే విధంగా ఉద్యోగబాధ్యతలు నిర్వహిస్తూ మంచిపేరు తెచ్చుకున్న వెంకటేశ్ విధులు నిర్వహించినకాలంలో ఎన్నో క్లిష్టమైనకేసులను పరిష్కరించారని అన్నారు. ఆయన బదిలీవల్ల ఖాళీ అయిన తన స్థానం భర్తీచేయలేనిదని ఆయనకు మరింత ఉన్నతస్థాయి పురోగతికలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అందరూ హృదయపూర్వకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ లక్షి ్మకాంతరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన కురుమ సంఘం నాయకులు


ఎస్ఐని సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

**నాగల్‌గిద్ద, జూలై 29, ప్రభాతవార్త:**
నాగల్‌గిద్ద పోలీసు ఠాణా ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను మంగళవారం కురుమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కురుమసంఘం మండల అధ్యక్షులు మేత్రి శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రోటీన్ పౌష్టిక చాకోమాల్ట్ అందజేత

**గుమ్మడిదల, జూలై 29, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపల్‌కేంద్రంలోని అంగన్వా విద్యార్థులకు సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎలుక కృష్ణ విద్యార్థుల ఎదుగుదలకు ఉపయోగపడే ప్రోటీన్‌పౌష్టికచాకోమాల్ట్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎలుక కృష్ణ మాట్లాడుతూ.. చిన్నారులు పౌష్టిక ఆహారం తిని ఆరోగ్యంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పండుగ

**అమీన్‌పూర్, జూలై 29, ప్రభాతవార్త:**
నాగపంచమి పండుగను అమీన్‌పూర్ మున్సిపాలిటీప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మంగళవారం నాగుల పంచమి పండుగ సందర్భంగా శ్రీభ్రమరాంబికాదేవిశంభులింగేశ్వరస్వామి ఆలయంతోపాటు వివిధకాలనీలలో ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయం నుండి పెద్ద సంఖ్యలో మహిళలు నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు.



ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డిఎం అండ్ హెచ్ఓ ధనరాజ్

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**బెజ్జంకి, జూలై 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్, హుస్నాబాద్ పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ ఆనంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసకోవడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు మర్యాదగా మెదులుకోవాలన్నారు.అనంతరం ఫార్మీసి స్టోర్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ కృష్ణతేజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే బెజ్జంకి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని వారు సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

## శివాలి తండాలో ఘనంగా శీత్లా వేడుకలు



నైవేథ్యం సమర్పిస్తున్న తండావాసులు

**ధూళిమిట్ట, జూలై 29, ప్రభాతవార్త :** గిరిజనులు ప్రతీ ఏటా జరుపుకునే శీత్లా భవాని వేడుకలను మండలంలోని బెక్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని శివాలితండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులు వేసుకుని మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం ఆరాధ్యదేవతలకు నైవేథ్యం సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో తండా పెద్ద మనిషి లకావత్ హరిలాల్‌నాయక్, నాయకులు రూప్లానాయక్, కిషన్‌నాయక్, భీమానాయక్, రవి, నాగరాజు, సురేష్, దేవేందర్,తో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే మహాధర్నా నిర్వహిస్తాం : పిఆర్‌టియు నేత మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

**హుస్నాబాద్ టౌన్, జూలై 29, ప్రభాతవార్త :** ఆగస్టు 15వ తేదీలోగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే పిఆర్‌టియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మహాధర్నా నిర్వహిస్తామని ఆ సంఘం నాయకులు వంగ మహేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి రాజయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధానకార్యదర్శి శశిధర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళలతో పాటు ఇందిరా పార్క్ వద్ద 10 వేల మందితో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియోషన్ అధ్యక్షులు పంజా రాజమల్లు, జిల్లా అసోయోషన్ అధ్యక్షులు లింగారెడ్డి, అక్కన్నపేట మండల మాజీ అధ్యక్షులు కిషన్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



అహ్మదీపూర్‌లో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

**గజ్వేల్ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త):** నాగుల చవితి సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు పుట్టల వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో, వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పుట్టల వద్దకు వెళ్ళి నాగదేవతకు పాలు, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే గజ్వేల్‌లోని పోచమ్మ, మహంకాళమ్మ, వెంకటేశ్వరాలయం భక్తులతో సందడి నెలకొంది. మహిళలు ఉపవాసంతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి.

## ధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు

**గజ్వేల్, జూలై 29 (ప్రభాతవార్త):**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్‌హబ్ ఆవరణలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీఅహ్మద్, టిపిటిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు తాళ్ల నాగరాజు, యుఎస్‌పిసి నాయకులు మహమ్మద్ పాషా, ప్రభావతి, ఆదిలక్ష్మి, స్వరూపరాణి, మంద శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, దేవసాని వేణు, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

# ఎరువుల సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం కుట్ర

**సిపిఎం నేత శివరాజ్**

**హుస్నాబాద్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే ఎరువుల బస్తాలపై ఇచ్చే సబ్సిడీ ఎత్తివేయాలనే కుట్ర చేస్తుందని సిపిఎం పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోతు శివరాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో గ్రోమోర్‌లో 300 మెట్రిక్ టన్నులు ఉండాల్సిన యూరియాకు కేవలం 20 టన్నులే ఉండని యూరియాతో పాటు డిఏపి కొరత రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే ఎరువుల కొరత ఇలా ఉందంటే ప్రభుత్వాలకు రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కావాల్సినంత ఎరువులు దిగుమతి చేయలేని పాలక ప్రభుత్వాలు రైతులు ఎక్కువ ఎరువులు వాడితే భూసారం తగ్గుతుందని సాకులు చెప్పుకున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరును చూస్తుంటే యూరియాపై రూ. 2000, డిఏపిపై రూ. 1700 ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. ఇదిలా ఉంటే ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా కొనుగోలు చేయాలని ఇతర మందు బస్తాలు, పత్తి మందులు కొనుగోలు చేస్తేనే ఇస్తామని అదీ రూ. 50 నుండి రూ. 100 వరకు ఎక్కువ వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు స్పందించి రైతులకు కావాల్సిన ఎరువులను సరఫరా చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు గుగులోతు రాజునాయక్, ప్రవీణ్, లోకేష్, రాయుడు, బిక్షపతి, రవిందర్ ఉన్నారు.



ఎరువుల నిల్వల రికార్డు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యుఎస్‌పిసి నాయకులు**

**గజ్వేల్ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త):**
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) నాయకులు అన్నారు. మంగళవారం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి నాయకులు టి.శివలింగం, పి.పాపిరెడ్డి, జి.విద్యాసాగర్, జి.కనకరాజు, ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దుచేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్‌టైం అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యుఎస్‌పిసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, ఉపాధ్యాయులు బాపురెడ్డి, బిక్షపతి, లింగం, శేఖర్, భూపాల్‌రెడ్డి, జ్యోత్స్న, జ్యోతి, రాజ్యలక్ష్మి, అనూష, కవిత తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యుఎస్‌పిసి నాయకులు



ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్న బాధితులు

## ప్లాట్లను కబ్జా చేసి బెదిరిస్తున్నారు

**మంత్రి వివేక్‌కు వినతి పత్రం అందజేసిన బాధితులు**

**సిద్దిపేట రూరల్, జూలై 29,ప్రభాతవార్త :** అక్రమంగా మా ప్లాట్లను కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపిస్తూ మంగళవారం సాయికృష్ణ రియల్ ఎస్టేట్‌లోని ప్లాట్ల యజమానులు కార్మిక, భూగర్భగనులశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని నారాయణరావుపేట మండల కేంద్రంలో కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్లాట్ల యజమానులు, బాధితులు కొండ రమేష్, మద్దెల నారాయణ, మహ్మద్ జాకీర్‌భాష, మేడిశెట్టి నర్సింలు, చింతల శంభయ్య, మాణిక్య రావు, బేతి యాదగిరి,కొండ అనిత,మేడిశెట్టి లక్ష్మీ, రాజేందర్ తదితరులు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ పరిధిలోని సర్వే నంబరు 2000లో సాయి కృష్ణ రియల్ వ్యాపారుల నుంచి 1998లో 21 ఎకరాల్లో ప్లాట్లు చేసి 318 మందికి విక్రయించారని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ వ్యక్తి రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమంగా సర్వే నంబరు 2000లో ఎకరం భూమిని ధరణిలో తన పేరిట పాస్‌బుక్ చేసుకొని వెంచర్‌లోని 11 మందికి చెందిన 20 ప్లాట్ల హద్దురాళ్లను తొలగించారని తెలిపారు. ప్లాట్ల వద్దకు వెళితే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వెలిబుచ్చారు. న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

## 31న గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

**ములుగు, జూలై 29 (ప్రభాతవార్త):**
ములుగు సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ ఎంపిసి, బిపిసి గ్రూపులలో మొదటి సంవత్సరంలో మిగిలి పోయిన సీట్లకుగానూ ఈనెల 31వ తేదీన స్పాట్ ఆడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ.పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. పాత మెదక్ జిల్లాకు సంబంధించిన మరియు 2025 మార్చి పదవ తరగతి మొదటి అటెంప్ట్‌లో పాస్ అయినటువంటి విద్యార్థినిల నుండి ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కళాశాలలో దరఖాస్తులు స్వీకరించి 2 గంటల తర్వాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. అడ్మిషన్ల కోరు విద్యార్థినిలు ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్‌సి ఆన్‌లైన్ మెమో, బోనాఫైడ్‌తో పాటు ఆధార్ మరియు పైన పేర్కొనబడిన అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## యూరియా కొరత లేదు.. ఆందోళన చెందొద్దు

**మిరుదొడ్డి, జూలై 29, ప్రభాతవార్త :** మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బోనాల మల్లేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కో-ఆపరేటివ్ సొసైటీతో పాటు ఫర్టిలైజర్ షాపుల ద్వారా 20 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉంద న్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ కార్యదర్శి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టి భక్తుల ఇబ్బందుల తొలగింపు

**కొమురవెల్లి, జూలై 29, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం పాత అన్న సత్రం నుంచి కోడెల స్తంభం ముందు ఓపెన్ డ్రైవ్‌లైన్ పది రోజుల నుంచి మురికి నీరు బయటకు వచ్చి దుర్వాసన వెదజల్లడంతో భక్తుల ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పక్కనే ఉన్న బోర్లలోనికి మురికినీరు వెళ్తుందని ఎంపిడివో శ్రీనివాస్‌వర్మ, కార్యదర్శి హరి ప్రసాద్ దృష్టికి తీసుకరావడంతో వెంటనే అధికారులు సిద్దిపేట మున్సిపల్ నుంచి జెట్ మిషన్ తెప్పించి పారిశుధ్య పనులు చేపట్టి పూర్తి చేశారు.

## ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ..

**పాపన్నపేట, జూలై 29, ప్రభాతవార్త:** కేజీబీవీ బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామని జీవన్ ఆధార్ సొసైటీ డాక్టర్ నిహారిక ఫౌండేషన్ ప్రతినిధులు, జేపీసీ ఫౌండర్ నిరుపమా, సక్రు బాయ్ అన్నారు. మంగళవారం పాపన్నపేటలోని కేజీబీవీ విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలకు సరిపడ శానిటరీ ప్యాడ్స్‌ను అందించామన్నారు. అనంతరం సెక్రెటరీ సక్రుబాయ్ మెదక్ జిల్లాలో పాపన్నపేట, కొల్చారం, టెక్మాల్, చిన్నశంకరంపేట కేజీ బీవీలలోని విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీచేస్తున్నామన్నారు. కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుఎస్‌పిసి సంఘం నాయకులు

## ధర్నా జయప్రదం చేయండి :యుఎస్‌పిసి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జులై 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలని, అసంబద్ధమైన సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని, డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో ఆగస్టు 1న సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుపబోతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం యూఎస్పీసీ నాయకులు, సంగారెడ్డిలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో కలిసి ధర్నా జయప్రదానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుఎస్పిసి నాయకులు బి.సాయిలు, బి.కమలాకర్ రావు, కె.అర్జున్, బి.స్వామి, వినయ్ కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం : సిఐ

**గజ్వేల్ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త):** విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని గజ్వేల్ సిఐ రవికుమార్ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని మైనార్టీ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థికి కృషి, పట్టుదల, ముందుచూపు ముఖ్యమని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. షీటీమ్ ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, మహిళలు, పిల్లలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు, గజ్వేల్ ఏఎస్ఐ ఉమర్, షీటీమ్ సిబ్బంది మహేందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మహేష్, దివ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామక్కపేట గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**దుబ్బాక, జూలై 29, ప్రభాతవార్త :** రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను సీఈసీ గ్రూపు నందు మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన ఇంటర్మీడియట్ సీట్లకు గాను గురుకుల కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. శారద వెంకటేష్ మంగళవారం మీడియాకు తెలియజేశారు. పాత మెదక్ జిల్లాకు సంబంధించినటువంటి 2025 మార్చి పదవ తరగతి మొదటి అటెంప్ట్‌లో పాస్ అయినటువంటి విద్యార్థినిలు నుండి 31వ తేదీ రోజు రామక్కపేట గురుకుల పాఠశాల లో ఉదయం 9 గంటల నుండి 1:00 వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది, తరువాత 2:00 గంటల నుండి మేరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. అడ్మిషన్లు కోరకు విద్యార్థినులు ఒరిజినల్ కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఎస్ఎస్‌సీ ఆన్లైన్ మెమో, టీ.సీ, బోనొఫైడ్ లతో పాటు ఆధార్, పైన పేర్కొన్న బడినటు వంటి అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ తీసుకురావాలి అని, లొకేషన్ మరియు ఇతర వివరాల కొరకై 9502776552, 9949073083 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## పంటల కలుపు, చీడపీడలపై అవగాహన కలిగి ఉండాలి

**వ్యవసాయ కళాశాల విద్యార్థులు**

**నర్సాపూర్ జూలై 29, ప్రభాతవార్త:** పంటల్లో కలుపు యాజమాన్యం చీడపీడల యాజమానంపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూచించారు. మంగళవారం నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి మల్లారెడ్డి యూనివర్సిటీ నుంచి వ్యవసాయ కళాశాల విద్యార్థులు కలుపు యాజమాన్యం చీడపీడల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైరులు మోగి పురుగును నారుదశ నుంచి అదుపులో ఉంచడం వల్ల పైరు బాగా పెరిగి వరి నుండి వచ్చే తాలూను నివారించవచ్చని తెలిపారు. ఈ మేరకు అంకురం నుండి చిరు పొట్ట దశలో తప్పనిసరిగా ఎకరాకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు లేదా క్లోరంట నీలి ప్రోల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. పైరులు కలుపు ను సకాలంలో నివారించడంతో అధిక దిగుబడులు వస్తాయని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు లక్ష్మీ ్మ ప్రసన్న, ఇందు,జయశ్రీ, కేజియ, కళ్యాణి, ఈవో దుర్గాప్రసాద్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదు

**బిఆర్ఎస్ నేత ఎన్వై యాదవ్**

**మిరుదొడ్డి, జూలై 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీవరకు గొప్పలు చెప్పడంతప్ప పేదలకు ఒరగబెట్టిందేమిలేదని బిఆర్ఎస్ నాయకులు ఎన్వైయాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోతెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి రోడ్డు గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడులేడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు కావస్తున్న దుబ్బాక నియోజకవర్గానికి నిధులు ఇవ్వడంలో మొండి చెయి చూపుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు దుబ్బాక నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని లేనియెడల ఆందోళనలు చేస్తామన్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది : ఎఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ఏఎస్ఐ మణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని మహ్మదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు.మనిషి జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనదని, ఈ సమయంలో చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని లేదంటే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు అకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. విద్యార్థు వారి తల్లితండ్రుల కష్టాలను మరిచిపోవద్దన్నారు. ప్రతీ ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేరానికి గురైతే 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు వేదింపులకు గురైతే 112, 8712667434 నంబర్‌కు సంప్రదించాలన్నారు. షీటీం బృధం సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

## డిజిటల్ తరగతులతో అనేక లాభాలు : ప్రిన్సిపాల్

**హుస్నాబాద్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు అనేక సౌకర్యాలు అందిపుచ్చుకోవచ్చని ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిజిటల్, కామర్స్ కార్యశాలను ప్రారంభించారు. విద్యార్థులు డిజిటల్ పాఠాల ద్వారా ఎన్నో నేర్చుకోవచ్చని, డిజిటల్ తరగతుల్లో ఆర్టిఫిషిచల్ ఇంటలీజెన్సీ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలతో పాటు వివిధ సాఫ్ట్‌వేర్‌లతో కావాల్సిన అన్ని నేర్చుకునే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ చంద్రమౌళి, కోఆర్డీనేటర్ బాలరాజు, అనిల్,ఇందిరా, నాయనదేవి, కుమారస్వామి, ఫాతిమా, అనిత, విజయ, సుధ, మాధురి, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, పర్శరాములు ఉన్నారు.

## గురుకుల పాఠశాలల్లో స్పాట్ అడ్మిషన్లు

**హుస్నాబాద్‌రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర జానియర్ కళాశాలతో పాటు బాలికల గురుకుల కళాశాల (బెజ్జంకి)లలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్ మీడియట్‌లో ఖాళీగాఉన్న సీట్ల భర్తీకి ఈనెల 31వ తేదీన స్పాట్ అడ్మిషన్లు తీసుకోనున్నట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు వైబి శామలత, విజయలు వేరు వేరుగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో హుస్నాబాద్‌లోని బాలుర గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్‌లో సిఈసి, హెచ్ఈసి, టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ గ్రూపులు, బాలికల కళాశాలలో ఎంఈసి, సిఈసి గ్రూపులలో ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని, ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 31 మద్యాహ్నం లోపు పాఠశాలలలో దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అదే రోజు మద్యాహ్నం రెండు గంటల నుండి కౌన్సిలింగ్ నిర్వహించి అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని, పూర్తి వివరాల కోసం బాలుర పాఠశాల 8341106494, 9848573049, బాలికల పాఠశాల 7995010580 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సిద్దిపేట అర్బన్, జూలై 29, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంతో పాటు పరిసరా ప్రాంతాలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమి పురస్కరించుకొని పట్టణంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అలియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ ఈశ్వర్ చరణ్ పట్టణంలోని నాగ దేవాలయం వద్ద ఆవు పాలు, జొన్న పాలు పంపిణీ చేశారు. అలాగే విక్టరీ టాకీష్ వద్ద, హైదారాబాద్ రోడ్డులోని పుట్ట వద్ద వైస్ గవర్నర్ శివకుమార్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు, అలియన్స్‌క్లబ్ ప్రతినిధులు వనజ, వైకుంఠం, ధనుంజయ, రేణుక, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షులు వెంకటేశం, సాయిగాయత్రి క్లబ్ అధ్యక్షులు ప్రసన్న, స్నేహ క్లబ్ కార్యదర్శి మచ్చేందర్, కోశాధికారి బాలశేఖరం, సభ్యులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**



పుట్టలో పాలుపోస్తున్న భక్తులు

**చిన్నశంకరంపేట, జూలై 29,ప్రభాతవార్త:** మండలంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేయడంతో పాటు, మహిళలు పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

**కౌడిపల్లి మండలంలో...**



రేణుక ఏల్లమ్మ ఆలయం వద్ద నాగుల పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** కౌడిపల్లి మండలంలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆది నుండి హిందువులకు నాగుల పంచమి నాడు నాగుల పుట్టలో పాలు పోసినట్లైతే పంట పొలాలలో పనులు చేసుకోనే సందర్భంగా నాగుపాములు కాటు వేయవని అపారమైన నమ్మకం, ఆచారం ఉంది. దీనిని పురస్కరించుకుని కౌడిపల్లి మండల వ్యాప్తంగా ఉదయం నుంచి భక్తులు నూతన వస్త్రాలను ధరించి గ్రామ దేవతాలయాల వద్ద గల నాగుల పుట్టకు పాలు పోసి, పూజలు జరిపించారు. కాగా నాగుల పంచమి రోజున నాగులపుట్టలో పాలు పోసి పుట్ట నుండి భక్తుల ఇంటి వరకు మొక్కజోన్నతో చేసిన ప్యాలాలు వేసుకుంటు వచ్చి, మిగిలిన వాటిని వినాయక చవితి రోజున భుజించడం వలన ఆరోజు చంద్రవంక చూసిన ఏలాంటి దోషాలు రావని హిందువుల ఆచారంగా ప్రచారంలో ఉంది. కౌడిపల్లిలోని రేణుక ఏల్లమ్మ ఆలయం వద్ద భక్తులు పెద్దఎత్తున పుట్టలో పాలుపొయడానికి రావడంతో జాతరగా మారి పొయింది. కార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పేటలో...**

**సదాశివపేట, జూలై 29(ప్రభాతవార్త):** నాగులపంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకోవాలి కాలనీలోని మహిళలు కలిసి నాగుపాము నివసించే పుట్టకు పూజలు చేశారు పసుపు కుంకుమలు పూలతో పుట్టను అందంగా అలంకరించారు.దూపదీప నైవేద్యములతో ఆ నాగరాజు స్వామిని అలంకరించారు. వారి పూజలు స్వీకరించడానికి స్వయంగా నాగరాజు స్వామి వచ్చి తానే స్వయంగా జలాభిషేకం, పాలా భిషేకం చేయించుకున్నాడు. నాగరాజు స్వామిభక్తులకు దర్శనమిచ్చి వెళ్లిపోయాడు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, జూలై 29 (ప్రభాతవార్త) :** నాగుల పంచమి పురస్కరించుకొని మండల కేంద్రమైన శివ్వంపేట లో పాటు అన్ని గ్రామాలలో నాగన్నకు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకొని నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మండలంలో ఘనంగా నాగ పంచమి వేడుకలు



మనూర్‌లో నాగుల పుట్టల వద్ద మహిళలు పూజలు చేస్తున్న దృశ్యం

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు తమ చిన్నారులతో ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ శివారులోని నాగుల పుట్టల వద్ద ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు తమచిన్నారులతో పుట్టింటికి చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**–నాగులమ్మ ఆలయంలో కార్పొరేటర్ సింధూ పూజలు**



నాగుల పుట్టలో పాలు పోస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూలై 29, ప్రభాతవార్త:**
నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లోని ఆలయాలు, గ్రామశివారులోని నాగుల పుట్టల వద్ద మహిళలసందడి నెలకొంది. రామచంద్రాపురంలోని రామచంద్రారెడ్డినగర్‌లో కొలువున్న శ్రీనాగులమ్మతల్లి ఆలయంలో కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నాగులకు పాలుపోశారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు నాగులమ్మతల్లికి వేడుకున్నారు.

## సేంద్రియ ఎరువులతో పంటదిగుబడి మెరుగు

**–వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్‌కుమార్**



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎడిఎ నూతన్‌కుమార్

**సిర్గాపూర్, జూలై 29, ప్రభాతవార్త:**
రసాయన ఎరువుల వినియోగంతగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగిస్తే పెట్టుబడి ఖర్చులుతగ్గడంతోపాటు పంటలదిగుబడి మెరుగుపడుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ) నూతన్‌కుమార్ అన్నారు. మంళవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతువేదికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన్‌కుమార్ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న సోయాబీన్, పత్తి పంటలను పరిశీలించి పంటను ఆశించిన తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యతేజ, ఎఈఓలు భాస్కర్, సమతారెడ్డి, శివకుమార్, సంజీవరెడ్డి, మాజీసర్పంచ్ శ్రీనివాస్ రావుపాటిల్, విఠల్‌రెడ్డి, జయరాజ్, కృష్ణ, జమీల్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడదను అరికట్టండి

**–ఆర్‌డిఓకు బిఆర్ఎస్ నేతల వినతి**



ఆర్‌డిఓకు వినతిపత్రం అందచేస్తున్న నామ రవికిరణ్

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంతో పాటు విలీన గ్రామాల ప్రజలు వీధి కుక్కల బెడదతో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, వీధి కుక్కల బెడదను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ ఆధ్వర్యంలో నాయకులు ఆర్‌డిఓకు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నామరవికిరణ్ మాట్లాడుతూ రోడ్లపై వీధి కుక్కలు గుంపులుగుంపులుగా తిరిగాడుతూ వాహన చోదకులను, ప్రయాణికులను, కాలనీల్లో చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్లపై ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, పలువురు చిన్నారులను వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చాయని గుర్తు చేశారు. ప్రజల వీధి కుక్కలతో నిత్యం నరకం అనుభవిస్తున్నా, మున్సిపల్ అధికారులకు పట్టడంలేదని విచారం వ్యక్తంచేశారు. వీధికుక్కల బెడద తగ్గేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ యాదవ్, నరేష్‌రెడ్డి, సందీప్‌రాజ్, జహీర్, అజయ్‌స్వామి, అల్లాడి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి పర్వదినం



చౌటకూరులో నాగులమ్మ విగ్రహాలకు పూజలు చేస్తున్న మహిళలు

**చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:**
మండలకేంద్రాలైన చౌటకూరు, పుల్‌కల్‌లతో పాటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో మంగళవారం నాగులపంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అత్తారింటికి వెళ్లిన గ్రామాల ఆడపడుచులు తమ చిన్నారులతో పుట్టింటికి చేరుకోవడంతో గ్రామాల్లో మహిళల సందడి కానవచ్చింది. ఉదయం గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల శివారులోని నాగులు పుట్టలవద్ద మహిళలు తమ కుటుంబ సభ్యులను సల్లగా చూడాలని నాగులమ్మ తల్లిని వేడుకున్నారు.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభ

**దుబ్బాక, జూలై 29, ప్రభాతవార్త:**
చేనేతకార్మికులకు ఇచ్చినహామీను నిలబెట్టుకోవాలని సిద్దిపేట జిల్లా కోఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీయస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజుమాదిగ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6000, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళల, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్నిరకాల చేయూత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్‌చేస్తూ మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. దుబ్బాక మండల కేంద్రం చేనేత కార్మికులతో ఎమ్మార్పీఎస్ దుబ్బాక మండల అధ్యక్షులు జోగయ్యమాదిగ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లిగారి యాదగిరిమాదిగ, ముక్కపల్లి రాజు, సిద్దిపేట జిల్లా కో ఇంచార్జి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడినా, అనేకసామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్నివర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్‌దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ.6 కిలోల బియ్యం పెంపు, మహిళలపై అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పునరుద్ధరణ మొదలగు వాటిమీద పోరాడి పాలకుల మెడలువంచి సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా నేడు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినహామీ ప్రకారం వికలాంగులకు రూ. 4000 నుండి రూ.6000 వరకు అలాగే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ.2000 నుండి రూ.4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి 19నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్నిరకాల చేయూత పెన్షన్‌లను పెంచాలని డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమంలోభాగంగా ఆగస్టు3న గజ్వేల్, దుబ్బాక, నియోజకవర్గం చేయూత పెన్షన్‌దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీయస్ నాయకులు, చేనేత నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## శ్రావణ మాసంలో భజన కార్యక్రమం

**–ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్**



భజన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జూలై 29, ప్రభాతవార్త:**
శ్రావణమాసం సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరంలో 41 రోజులపాటు భజనమండలిచే ప్రతిరోజు రాత్రి భజనకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హనుమాన్ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం అనేది శివునికి ప్రత్యేకమైనదని ఆపరమశివునికి పూజలతోకొలిస్తే కోరినకోరికలు తీర్చడంతోపాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉంటారని కాబట్టి శివుని ప్రజలు నమ్మకంగా ఈమాసం మొత్తం పూజిస్తారు అన్నారు. ఈభజనమండలిలో శ్రీనివాస్ పంతులు, శీర్నా శ్రీనివాస్, రాచన్న చారి, గాజుల అశోక్, జైరాం మనోహర్, మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, గుజ్జరి శంకర్, ఆధ్వర్యంలో ప్రతి రోజు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**న్యాల్‌కల్, జూలై 29, ప్రభాతవార్త:**
రైతులకు అందచేసిన నాణ్యమైన విత్తనాలతో (పెసర, కంది)పంటలను సాగుచేస్తున్న రైతుల పొలాలను మంగళవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని రాంతీర్థం గ్రామంలో రైతు గొల్ల పెంటప్ప సాగుచేస్తున్న పంటలను పరిశీలించి అధికదిగుబడికి యాజమాన్య పద్ధతులను అధికారులు రైతుకు సూచించారు. పంటకు సోకే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ, ఎఈఓ సాయిలు రైతుకు సూచించారు.

## వన దుర్గమ్మ సేవలో ఆర్టీఐ కార్యదర్శులు



ఆలయ ప్రాంగణంలో ఆర్టీఐ సభ్యులను సన్మానం చేస్తున్న అర్చకులు

**పాపన్నపేట, జూలై 29, ప్రభాతవార్త :**
సమాచార హక్కులచట్టం కార్యదర్శులు మంగళవారం ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఆర్టీఐకార్యదర్శి రాములు, డిప్యూటీ కార్యదర్శి ప్రమీల, సభ్యులు ఉదయం ఏడుపాయలకు రాగా వారికి సిబ్బంది ఆలయమర్యాదల ప్రకారం స్వాగతంపలికారు. అర్చకులు శంకర శర్మ, పార్థివశర్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి, ఆర్టీఐ అధికారులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రతాప్‌రెడ్డి, సూర్య శ్రీనివాస్, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



పుట్టలో పాలు పోసి పూజలు చేస్తున్న మహిళలు

**మునిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:**
నాగ పంచమి వేడుకలను మంగళవారం మండలంలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో మహిళలు నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు చేశారు. పాముపుట్టలలో పాలుపోసి, పేలాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పసుపు,కుంకుమ, కుడుక తదితర కానుకలు సమర్పించారు. తమ కుటుంబంలోని పిల్లాపాపలను చల్లగా చూడాలని మొక్కుకున్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**నారాయణఖేడ్, జూలై 29, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలంలోని మహిళలు నాగుల పంచమి సందర్భంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హిందూమతంలో నాగపంచమి పండుగను వైభవంగా జరుపుకుంటారు. ఈరోజు శివునితోపాటు, నాగదేవతను పూజించే సంప్రదాయం ఉంది. ప్రతిసంవత్సరం శ్రావణమాసంలోని శుక్లపక్షం 5వరోజున నాగపంచమి పండుగను జరుపుకుంటారు. మంగళవారం పట్టణంలోని నాగులమ్మ దగ్గరకువెళ్లి కాలనీవాసులు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జూలై 29, ప్రభాతవార్త:**
రైతులతోపాటు అన్నివర్గాలవారికి వివిధరకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్‌కిషన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండలపరిధిలోని మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు. అదేవిధంగా మహిళాసంఘాలకు 20లక్షలరుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్నిరకాల లోన్లతోపాటు విద్యార్థులకు స్వదేశీ, విదేశీ విద్య, వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమబ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బాపురెడ్డి, సాయినాథ్‌రావు, బ్యాంకు సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ మణికిరీటం సి.నారాయణరెడ్డి

**–ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్**

**మెదక్ టౌన్, జూలై 29, ప్రభాతవార్త:**
డిగ్రీకళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సి.నారాయణరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ హుస్సేన్ మాట్లాడుతూ నారాయణరెడ్డి చేసిన సాహితీ సేవలను కొనియాడి, నివాళులు అర్పించారు. సి.నారాయణరెడ్డి చేసిన సాహిత్యాన్ని విద్యార్థులకు వివరించారు. జ్ఞానపీఠ పురస్కారం పొంది తెలుగువెలుగులను జాతీయ స్థాయిలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణుగోపాల్‌శర్మ, డా.అరుంధతి, డా.రాగుల సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్‌దారుల సన్నాహక సభను జయప్రదం చేయండి



వంటేరు ప్రతాప్‌రెడ్డితో విహెచ్‌పిఎస్, టిజిడిజేఏసి, ఎమ్మార్పీఎస్ నాయకులు

**గజ్వేల్ టౌన్, జూలై 29, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలో ఆగస్టు 3న నిర్వహించే దివ్యాంగుల ఆసరా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు దివ్యాంగులు, ఆసరా చేయూత పెన్షన్‌దారులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, టిజిడిజెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్యలు పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని మంగళవారం వారు కలిసి సన్నాహక సభకు ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13న హైద్రాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో పెన్షన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయడంకోసం ఆగస్టు3న గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల చేయూతపెన్షన్‌దారుల సన్నాహకసభను గజ్వేల్‌పట్టణంలోని శోభగార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకుముఖ్యఅతిథిగా మందకృష్ణమాదిగ రానున్నట్లుతెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కో-ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షుడు ముక్కపల్లి రాజు, జిల్లాఉపాధ్యక్షుడు బుడిగె మహేష్, ఎంఎస్పి సీనియర్ నాయకుడు మైస రాములు, జగదేవ్‌పూర్, మర్కుక్ మండలాల అధ్యక్షులు పోసానిపల్లి రాజు, మొండి రమేష్, నాయకులు ముంద్రాతి కృష్ణ, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మండల కురుమ సంఘం నియామకం



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కురుమ నాయకులు

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:**
మండల కురుమసంఘం నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలసంఘం అధ్యక్షులుగా ముద్దమల్లేష్ కురుమ, ఉపాధ్యక్షులుగా మనమొల మల్లేష్‌కురుమ, కార్యదర్శిగా రమేష్‌కురుమ, కోశాధికారిగా గడ్డమీది నగేష్, సలహాదారుగా యం.రాములుకురుమ, మండలయువతసంఘం అధ్యక్షులుగా రాజుకురుమ, ఉపాధ్యక్షులుగా శిరుర్ దశరథ్‌కురుమ, కార్యదర్శిగా కడేల శాంకురుమలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తాలుకా కురుమసంఘం ఉపాధ్యక్షులు మేకల మల్గొండకురుమ, ప్రధానకార్యదర్శి నవనాథ్‌కురుమ, నారాయణఖేడ్ కురుమ, యువజనసంఘం అధ్యక్షులు లోండే నర్సింలు, ప్రధానకార్యదర్శి వెంకట్‌కురుమ, ప్రభాకర్‌కురుమ, తాలుకా కార్యవర్గసభ్యులు కాశీనాథ్‌కురుమ, మండల కురుమసంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నక్షబాట సర్వే చేయండి-దారి చూపండి

**–కలెక్టర్‌కు వడ్డెనగూడ తండావాసుల వినతి**



నక్షబాటలో దారిచూడాలని పొలంవద్ద నిరసన వ్యక్తంచేస్తున్న రైతులు

**కంది, జూలై 29, ప్రభాతవార్త:**
వ్యవసాయ పొలాల వద్ద నక్ష బాటను సర్వే చేసి తమకు దారి కేటాయించాలని మండల పరిధిలోని వడ్డెనగూడ తండావాసులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో మొరపెట్టుకున్నారు. గ్రామశివారులోని 350,351, 352,353,354,355,356 సర్వేనంబర్‌ల గుండా ఉన్న నక్షబాటలో 312 నుంచి 355 సర్వేనంబర్‌వరకు రైతులందరం దారిగా వాడుకుంటూ వస్తున్నాము. సర్వే నంబర్ 342 నుంచి 354 వరకు ఉన్న ప్రభుత్వ నక్షబాటను కొందరు రైతులు కబ్జా చేయడంతో అటుగా ఉన్న తమకుచెందిన 15ఎకరాల వ్యవసాయ భూమికి వెళ్లేందుకు కబ్జాదారులు అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేస్తూ నక్షబాట వద్ద రైతులు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ పలుమార్లు తహసీల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని, తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నక్ష బాటను సర్వే చేసి తమకు దారి చూపాలని రైతులు వినతి చేస్తున్నారు.

## ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు ఘనసన్మానం



ఎంపిడిఓ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:**
మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌ను కాంగ్రెస్‌నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రాజు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, ఆకాష్‌రావుపాటిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌రావు, రఘురాం, వెంకట్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్త

**పుల్‌కల్, జూలై 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇసోజీపేటలో రైతులు సాగుచేస్తున్న పంటలను ఏరువాక కేంద్రం-సంగుపేట సమన్వయకర్త శాస్త్రవేత్త విశ్వకర్మ పరిశీలించారు. పత్తిపంటలో రసంపీల్చే పురుగుల లక్షణాలు గుర్తించామని, తెగులు నివారణకు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అధికవర్షాల మూలంగా పొలాల్లో ఆగి ఉన్న నీటిని తీసేయాలని, కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎకరానికి 4లింగాకర్షకబుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు గొల్ల వెంకటేశం, మంగలి రాములు, ఏరువాకకేంద్రం వైపి-2 రేఖా, వైపి-1 ఎస్.శ్రీకాంత్ ఉన్నారు.

## 31న స్పాట్ అడ్మిషన్లు

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల (న్యాల్‌కల్) దిగ్వాల్‌లో గల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటిసంవత్సంలో ఆయాగ్రూపులలో (ఎంపిసి, ఎలక్ట్రికల్ టెక్నీషియన్) ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్‌లతో భర్తీచేస్తున్నట్లు పాఠశాలప్రధానాచార్యులు రాములు ఒకప్రకటనలో పేర్కొన్నారు. జిఎంఆర్‌పాఠశాల ఆవరణలోగల సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్పాట్ అడ్మిషన్‌ను నిర్వహిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్‌లకు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని రాములు సూచించారు.

## ఎస్ఐని సన్మానించిన యువకులు



ఎస్ఐ దోమ సుజిత్‌ను సన్మానిస్తున్న యువకులు

**న్యాల్‌కల్, జూలై 29, ప్రభాతవార్త:**
హద్నూర్ పోలీసు ఠాణా ఎస్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దోమ సుజిత్‌ను మంగళవారం మండలయువకులు మర్యాదపూర్వకంగా పోలీసుఠాణాలో కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు (మట్కా,జూదం తదితర) కొనసాగకుండా తమవంతుగా పోలీసులకు సహకరిస్తామని యువకులు గొల్ల దత్తు, పెద్ద గొల్ల శ్రీనివాస్ మున్నూర్ రమేష్, రవి, మొగులప్ప, వెంకట్, మహేష్ పాటిల్ తదితరులు ఎస్ఐకి హామీచేశారు. మండలం ప్రశాంతంగా ఉండేలా చూడాలని యువకులు ఎస్ఐకి వినతిచేశారు.